
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 03
జనవరి 2025



## మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు



# కోతల రైతుభరోసా?





- ఇకపై రైతుల డిక్లరేషన్ తీసుకోనున్నట్లు ప్రచారం
- 1,33,396 మంది రైతుల్లో ఎందరిపై ప్రభావం?
- మరి గడిచిన రెండు సీజన్ల 'భరోసా' ఎగ్గొట్టినట్లేనా?
- తాజా సాయమూ సంక్రాంతి తర్వాతేనంటూ ప్రకటనలు
- హామీలు నెరవేర్చకపోవడంతో ఇప్పటికే కర్షకుల గుర్రు

భద్రాద్రి కొత్తగూడెం

రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మొత్తానికే కోతలు పెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు కర్షకుల్లో కలవరం మొదలైంది. పంటలు వేసిన రైతులకే రైతుభరోసా అంటూ పాలన చేపట్టిన మొదట్లోనే మొదలుపెట్టిన కాంగ్రెస్ పాలకులు.. తరువాత ఒక్కో నిబంధనను తెరమీదకు తెస్తూ వచ్చారు. అభిప్రాయ సేకరణలో రైతుల సూచనలనే పరిగణనలోకి తీసుకున్నామని చెబుతూ రైతుల నెత్తిన వారి చేయినే పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు ఏకంగా రైతుభరోసాకు ఎగనామం - మిగతా2లో

## ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేది పత్రికలే



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేది పత్రికలు అని సీఐ డి మధు పేర్కొన్నారులి. లిగురువారం స్థానిక శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మన తెలంగాణ 2025 క్యాలెండర్ను మన తెలంగాణ దినపత్రిక ఆర్సి ఇంచార్జ్ నాళ్ళ శ్రీనివాసరావుతో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో వాస్తవికతతో విలువలతో కూడిన వార్తలను ప్రచురిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా...

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను లాభదాయకంగా నడపాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- డిమాండ్ కు అనుగుణంగా మెనూ ఏర్పాటు చేయాలి
- కలెక్టరేట్ ఆవరణలో క్యాంటీన్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



## కోతల రైతుభరోసా?

-మొదటిపేజీ తరువాయి

పెట్టేందుకు కుట్ర పన్నుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సంక్రాంతి తరువాత రైతుభరోసా జమ చేస్తామంటూ కొన్ని నెలలుగా మంత్రులు ప్రకటనలు చేస్తూ వస్తున్నారు. తీరా సంక్రాంతి సమీపిస్తున్న తరుణంలో మరికొన్ని నిబంధనలంటూ లీకులు చేస్తున్నారు. ఇక నుంచి ఏ సీజన్‌కు ఆ సీజన్ చొప్పున రైతుల నుంచి స్వీయ ధ్రువీకరణ ప్రతాలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో నిజంగా పంట వేసిన రైతులకే రైతుభరోసా ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఈ ఆలోచనలనే అమలుచేస్తే పేద రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోయే ప్రమాదం పొంచి ఉంది. అధికారం కోసం అన్నదాతలను అడుగడుగునా మభ్యపెట్టింది కాంగ్రెస్. తీరా అధికారంలోకి వచ్చాక తన కోతల ప్రతాపాన్ని కర్షకులపై చూపిస్తోంది. ఎకరానికి రూ.10 వేల చొప్పున మొన్నటి వరకూ నిరాటంకంగా రైతుబంధును అందిస్తూ వచ్చిన గత కేసీఆర్ ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలు చేసింది కాంగ్రెస్. పైగా తాము అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ సర్కారు ఇస్తున్నట్లుగా రూ.10 వేలు కాకుండా.. రూ.15 వేలు ఇస్తామంటూ నమ్మబలికింది. దీంతో అన్నదాతలు ఆదరించారు. కానీ.. తీరా అధికారంలోకి వచ్చాక వారినే నట్టేట ముంచాలని చూస్తోంది కాంగ్రెస్. అధికారం చేపట్టి ఏడాది దాటిపోయినా ఇప్పటికే రెండు సీజన్ల రైతుభరోసాకు ఎగనామం పెట్టింది. మరోవైపు రుణమాఫీ విషయంలోనూ మొండిచేయి చూపింది. అధిక శాతం మంది అర్హులైన రైతులకు రుణమాఫీని వర్తింపజేయలేదు. అనేక నిబంధనలు పెడుతూ అర్హులకు చోటులేకుండా చేసింది. ఇక రూ.2 లక్షలకుపైగా ఉన్న రుణాలున్న రైతులను పూర్తిగా పక్కన పెట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులందరూ ఇప్పటికే గుర్రుగా ఉన్నారు. రుణమాఫీ కాని రైతులందరూ సొసైటీల దగ్గర, బ్యాంకుల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకవైపు రైతుభరోసా ఇవ్వక, మరోవైపు రుణమాఫీ చేయక, ఇంకోవైపు బ్యాంకుల చుట్టూ తిరిగినందుకు పంటలు చేతికి రాక అన్ని విధాలా నష్టపోయిన అన్నదాతలు.. కాంగ్రెస్ సర్కారుపై కోపంతో ఉన్నారు. ఇదే సమయంలో సెల్ఫ్ డిక్లరేషన్ల పేరుతో రైతులపై పిడుగులు పడేసేందుకు సర్కారు కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**కుటుంబం యూనిట్..**

గత కేసీఆర్ ప్రభుత్వం రైతును యూనిట్‌గా తీసుకొని ప్రతి రైతుకూ రైతుబంధును అందించింది. కానీ.. ఏడాది క్రితం వచ్చిన కాంగ్రెస్ సర్కారు రైతు కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుంటోంది. గత ప్రభుత్వం ఒక రైతుకు ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతుబంధు అందించింది. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం కోతలు పెడుతూ ఏడు ఎకరాలుగా సీలింగ్ విధించే ప్రయత్నంలో ఉంది. దీంతో ఒకవేళ ఒక కుటుంబంలో భార్యాభర్తల పేరిట చెరో ఏడు ఎకరాల సాగు భూమి ఉన్నా ఇద్దరికీ కలిపి ఏడు ఎకరాల వరకే రైతుభరోసా అందించనుంది. అందులోనూ పంటలు సాగు చేస్తున్న భూములకే పంటల పెట్టుబడి సాయం అంటూ మెలిక పెడుతుండడంపై రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**జిల్లాలో 1,33,396 మంది రైతులు..**

జిల్లాలో 1,33,396 మంది రైతులున్నారు. ఏటా రెండు సీజన్లలో పంటలు సాగు చేస్తున్నారు. మొత్తంగా 4,50,800 ఎకరాల్లో పంటలను సాగు చేస్తున్నారు. ఇందులో పోడు రైతులు కూడా జొన్నలు, నువ్వులు పండిస్తున్నారు. వీరికి కూడా గత కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించింది. రైతుబీమా అమలు చేసింది. కానీ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఏరివేతల యత్నాల్లో జిల్లా రైతుల్లో ఎంతమంది రైతుభరోసాకు అర్హులవుతారన్న ప్రశ్న తలెత్తుతోంది.

## కంటోన్మెంట్ అభివృద్ధిలో బిజెపి నాయకుల పాత్ర కీలకం

**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధిలో బిజెపి నాయకులు మరియు కార్యకర్తల పాత్ర కీలకంగా ఉందని వారి కృషి ఫలితంగా కంటోన్మెంట్ లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జన్యావుల రామకృష్ణ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ వార్డ్ 6, పద్మనాభ కాలని ( మారుతీ నగర్ ఎక్సటెన్షన్) లో 15 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు నిరంతరం ప్రజల మధ్యలో ఉండి సమస్యలను గుర్తించి పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్నారని, ప్రజలతో మమేకమై ఎప్పటికప్పుడు ప్రతీ విషయాన్ని అధికారుల దృష్టికి మరియు నాయకుల దృష్టికి తీసుకువెళ్ళి అభివృద్ధి పనులు చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. వారి త్యాగం, వారి పోరాటం, సమస్యలపై వారు స్పందించే తీరు గొప్పదని కొనియాడారు.తరువాత కాలనీ వాసులు మాట్లాడుతూ ఫోన్ చేసిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడంలో రామకృష్ణ ముందుంటారని, ఏ సమస్య వచ్చిన నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తారని, వారి కృషి ఫలితంగా కంటోన్మెంట్ అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ రామకృష్ణ ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ 6 బిజెపి అధ్యక్షులు అజయ్ గౌడ్, నాయకులు రవీందర్ రెడ్డి, నాగభూషన్, నారాయణ, స్వరూప, భారతి, రమేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నిరంజన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల గ్రామంలో ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారి ఆదేశాలు మేరకు క్షయవ్యాధి నిర్మూలన దిశగా ప్రచారం కార్యక్రమంలో భాగంగా రాంకో సిమెంట్ యాజమాన్యం వారు గురువారం నాడు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పం దన లభించింది. కల్వటల గ్రామంలోని సచివాలయం లో డా. శశిధర్ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో 106 మంది రోగులు వైద్య సేవలు వినియోగించుకున్నారు. రోజులకు రెండు నెలలకు సరిపడే మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు డాక్టర్లు తెలిపారు. ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన పలు జాగ్రత్తలను రోగులకు సూచించారు. వ్యాధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించ్చవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైన్స్ జిఎం అజ్మల్ అహ్మద్, మైన్స్ డీఎం నాయుడు,నరేష్, డాక్టర్ శశిధర్, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు...

## స్టేడియంను నాశనం చేసారు

**హైదరాబాద్ :** ఉప్పల్ జిహెచ్ఎంసి స్టేడియంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రైవేట్ పార్టీ దుమారం రేపుతోంది. ప్రభుత్వ స్థలంలో న్యూ ఇయర్ వేడుకల పేరుతో అన్ లిమిటెడ్ మద్యం సరఫరా చేసి యువతను పెడదారి పెట్టించడంతో పాటు ప్రభుత్వ స్థలాన్ని నాశనం చేశారని చిలుకానగర్ కార్పోరేటర్ , జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ఆరోపించారు. త్రైవ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఇయర్ వేడుక లలో విపరీతమైన మద్యం సరఫరా , అసభ్యకరమైన డ్యాన్స్యులతో హంగామా చేశారని అన్నారు.

## ఉప్పల్ స్టేడియంలో ప్రైవేటు ఈవెంట్లు బంద్

**హైదరాబాద్ :** ఉప్పల్ జిహెచ్ఎంసి స్టేడియంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రైవేట్ పార్టీ దుమారం రేపుతోంది. ఈ సంఘటనపై జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు స్పందించారు. న్యూఇయర్ సెలబ్రేషన్స్ అనంతరం పగిలిన మద్యం సీసాలు , వ్యర్థ ఆహర పదార్థాలతో మున్సిపల్ గ్రౌండ్ మొత్తం భ్రష్టుపట్టించారని అందుకు బాధ్యులైన త్రైవ్ ఈవెంట్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఇకనుండి ఎటువంటి ప్రవేట్ ఈవెంట్లకు పర్మిషన్ ఇవ్వమని డిసి తెలిపారు

## పేదలతో ఆటలాడుతున్న జీహెచ్ఎంసి

**హైదరాబాద్ :** జిహెచ్ఎంసి అధికారులు పేదవారి ఆశలతో ఆడుకుంటున్నారని జియాగూడ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసారు. జిహెచ్ఎంసి అధికారులు స్థానికులకు కొందరికి ఫోన్ చేసి మీకు డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్లు అలర్ట్ అయ్యాయని వాటికి సంబంధించి డబల్ బెడ్ రూమ్ వద్ద ఉన్న వార్డ్ ఆఫీస్ కి రావాలని కోరారు, దీంతో ఫోన్ చేసిన వారందరూ వాట్ ఆఫీస్ వద్దకు వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు పడిగాపులు కాసి గత వారం రోజులుగా ఇదే జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ చేసి రమ్మని చెప్పి తీరా వారు వచ్చేసరికి ఆఫీసులకు తలుపులు పెట్టి వారి సొంత పనులపై వెళ్తున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకరోజు రెండు రోజులు కాదు ఇలా వారం రోజులు పాటుగా వర్డ్ ఆఫీస్ కి చెక్కర్లు కొడుతున్నామని ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాడు ఆఫీస్ వారిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

## రేవంత్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి గడ్కరీ ని సీఎం రేవంత్ రెడ్డి కలసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై వివరించారు. ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును మొత్తం కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని కోరాం. ముందు ల్యాండ్ సేకరించాలని కేంద్ర మంత్రి మాకు సూచించారు. దోచుకునే ,దాచుకునే ఆలోచన మాకు లేదని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. అయన గురువారం నాడు గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. ఇష్టా రీతిన ప్రాజెక్టు కాస్ట్ పెంచారు కాబట్టే..7 వేల కోట్ల ప్రాజెక్టులో 12 వేల అవినీతి జరిగిందని కేటీఆర్ అంటున్నాడు. కేటీఆర్ లాగే అందరూ చేస్తారనుకుంటున్నారు. కేసీఆర్ లా ప్రతిపక్షం ను మేము లేకుండా చేయాలనుకోవడం లేదు.. బలమైన ప్రతోపక్షం ఉండాలనుకుంటున్నాం. కేసీఆర్ ఎలాగూ బయటకు రాడు.. హరీష్ రావు, కేటీఆర్, కవిత వెళ్లి అయినా సమర్ధవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తే మంచిది. 2025లో అయినా బీఆర్ఎస్ నేతలకు జ్ఞానోదయం కలగాలి. రైతు భరోసా విషయం లో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది. కేసీఆర్ అనాలోచిత నిర్ణయం వల్ల రైతు బంధు లో 22 వేల కోట్ల రూపాయలు అనర్హులకు ఇచ్చారు. ఈ ఫార్ములా కేసులో కేటీఆర్ రోజు కో మాట మాట్లాడుతున్నాడు. ఓకరోజు సంబంధం లేదు అంటాడు.. మరోక రోజు అధికారులకు సంబంధం లేదు.. అంతా నేనే చేసాను అంటాడు. అధికారులకు సీరియస్ నెస్ తగ్గింది.

## తెలంగాణ హైకోర్టులో పూర్తిస్థాయి జడ్జీలు వుండాలి

**హైదరాబాద్ :** నేటికి సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్ సభ లో వేసిన ప్రశ్నోత్తరాల సమయం లో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణ కు ప్రత్యేక హై కోర్టు వచ్చింది. తెలంగాణ హై కోర్టు కు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా ఎపుడూ 23 మంది కి మించి భర్తీ చేయడం లేదని మాజీ ఎంపి బి వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ జడ్జీల్లో ఎస్సీ ,ఎస్టీ లకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జీలను నియమిస్తే దళిత గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది. కేసీఆర్ హయం లోనే మేము పార్లమెంటు లో ఒత్తిడి చేసిన ఫలితంగా హై కోర్టు జడ్జీల సంఖ్యను 42 కు పెంచారు. .హై కోర్టు లో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది ..జడ్జీలు పూర్తి స్థాయిలో ఉంటె తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయి లో జడ్జీల నియమాకానికి చర్యలు చేపట్టాలి. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థ లో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హై కోర్టులో నలుగురు జడ్జీలు ఉన్నారు. జడ్జీలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణ కు కూడా న్యాయం జరుగుతుంది. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వేస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట కు డబుల్ డెక్ ఫ్లై ఓవర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు.

## సిఎంఆర్ గర్ల్స్ హాస్టల్‌లో ఉద్రిక్తత

**మేడ్చల్ :** హాస్టల్ బాత్రూంలో వీడియోలు తీసారంటూ మేడ్చల్ లోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యా ర్థునీలు ఆందోళనకు దిగారు. వారికి విద్యార్ది సంఘాలు మద్దతు పలకడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. విద్యార్దినిలు హాస్టల్లో పనిచేసే సిబ్బంది విద్యార్థులను అసభ్యంగా వీడియో తీశారని ఆరో పిస్తూ బుధవారం రాత్రి ఆందోళన చేపట్టారు. సిఎంఆర్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ లో స్నానాల గదిలో వీడియోలు తీశారని ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారుఏ. నిందితుల పై చర్యలు తీసుకుంటామని, హామీ ఇచ్చేంతవరకు ఆందో ళన విరమించేది లేదని హాస్టల్ బయట బైఠాయించారు. ఈ ఘటనపై ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, స్పందించారు. హాస్టల్ ఉద్యోగుల వద్ద స్వాధీనం చేసుకున్న11 సెల్ ఫోన్లో లో అభ్యంతకర వీడియోలు ఏమీ లేవని స్పష్టం చేశారు. వీడియోలు రికార్డ్ చేసినట్లు కుడా ఎలాంటి ఆధారాలు లేవన్నారు. అటు కాలేజీ విద్యార్థులు గురువారం మరోసారి ఆందోళనకు దిగడంతో

## ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డు కు సన్మానం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డు బి. వెంకన్న ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందా రని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హెూంగార్డ్ ఆర్ ఐ సురేష్, ఖమ్మం జిల్లా హెూంగార్డ్ ఆఫీసర్ సంక్షేమ సంఘం పాల్గొన్నారు.

## కె.ఎల్.ఆర్ సిల్క్స్ షో రూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే....మట్టా.




సత్తుపల్లి జనవరి2 ప్రజా జ్యోతి.

పట్టణంలోని కేఎల్ఆర్ సిల్క్స్ షోరూమ్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం మెయిన్ రోడ్ లో గల షాపు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. అన్ని సౌకర్యాలు సత్తుపల్లిలో లభిస్తుంటే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. ఆమె వెంట కొత్తూరు ప్రభాకర్ రావు, రాజేష్,లీలారాణి తదితరులున్నారు.

## అప్పుడే వద్దాం అనుకున్నా...!

**వరదల సమయంలో చాలా చక్కగా పనిచేశారు**

**పీఎస్ఆర్ యూత్ నాయకుడు ఏనుగు మహేష్‌కు జిల్లా కలెక్టర్ అభినందన**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



అప్పుడే వద్దాం అనుకున్నా.... పనుల్లో పడి కుదర లేదు.... వరదల సమయంలో చాలా చక్కగా పని చేశారు...కష్టపడ్డారు అంటూ పీఎస్ ఆర్ యూత్ నాయకుడు ఏనుగు మహేష్ టీంను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సత్కరించారు. 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఐడిఓసి కి వెళ్ళిన మహేష్ ను, అతని టీం సభ్యులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- డిమాండ్ కు అనుగుణంగా మెనూ ఏర్పాటు చేయాలి**

**- కలెక్టరేట్ ఆవరణలో క్యాంటీన్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి**

**- సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి పరిశీలించి క్యాంటీన్ లో కూర్చొని టీ త్రాగారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్, క్యాంటీన్ నిర్వాహకులతో, డిఆర్డిఓతో మాట్లాడుతూ,ఇందిరా మహిళా క్యాంటీన్ వద్ద పాత్రలు కడిగేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో కలెక్టరేట్ ఉద్యోగుల డిమాండ్ ప్రకారం మెనూ ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ కు వచ్చే ప్రజలు, ఉద్యోగులకు అందిస్తున్న సేవలు, భోజనం నాణ్యత, రుచిపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటు లోటుపాట్లు లేకుండా క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు రెండవ అంతస్తులో క్యాంటీన్ ఉన్నట్లు తెలిసే విధంగా కలెక్టరేట్ ఆవరణలో, బస్ స్టాప్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ లో బయటి భోజనం అనుమతించరాదని, ఉద్యోగులు తమ వెంట తెచ్చుకున్న భోజనాన్ని వారికి కేటాయించిన భోజనశాలలో కూర్చొని తినే విధంగా సూచించాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలి**

**- జిల్లా ప్రగతిలో సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియా లని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నూతన సంవత్సరం సందర్భంగా అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి కేకును కట్ చేసారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం లో ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ప్రజలకు అందించుటకు ప్రణాళికబద్దంగా పని చేయాలన్నారు. జిల్లా ప్రగతిలో సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైనా ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు గ్యారెంటీ పథకాల అమలు, అభివృద్ధి చర్యలు, జాతీయ రహదారుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఉద్యోగి తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు కొంత సమయం నడవాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, రోజు శారీరక వ్యాయామం చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగత జీవితాల్లో కూడా ఉద్యోగులు సఫలీకృతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను పక్కాగా పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన విధులు విజయవంతంగా చేస్తూనే మన వ్యక్తిగత బాధ్యతలను సైతం పక్కాగా నిర్వహించుకోవాలని ప్రణాళికా బద్ధంగా ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేది పత్రికలే

**మన తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన సి ఐ మధు**

మధిర ఆర్సి ప్రజా జ్యోతి



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేది పత్రికలు అని సీఐ డి మధు పేర్కొన్నారులి. లిగురువారం స్థానిక శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మన తెలంగాణ 2025 క్యాలెండర్ను మన తెలంగాణ దినపత్రిక ఆర్సి ఇంచార్జ్ నాళ్ళ శ్రీనివాసరావుతో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో వాస్తవికతతో విలువలతో కూడిన వార్తలను ప్రచురిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తున్న "మన తెలంగాణ" దినపత్రికను ప్రతి ఒక్కరూ ఆదరించాలని, పాఠకులుగా నిలవాలని సూచించారులి. . "లిమన తెలంగాణ దినపత్రిక" పోషిస్తున్న పాత్ర ఎంతో విలువైనదని అభిప్రాయం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మన తెలంగాణ టౌన్ రిపోర్టర్ పబ్బతి జగదీష్, రూరల్ రిపోర్టర్ నాగరాజు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ, కళ్యాణ మండపం ఉపాధ్యక్షుడు పుల్ల ఖండం చంద్రశేఖర్, రిటైర్డ్ ఎండిఓ మాధవరపు నాగేశ్వరరావు, మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కోన దామోదర్ రావు, వాసవి క్లబ్ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల సురేష్, కోన మధు, మధిర సేవా సమితి అధ్యక్షుడు పల్లపోతుల ప్రసాదరావు, పాత్రికేయులు తాళ్లూరి అప్పారావు, అరుణ్, శ్రీధర్, అర్జున్, వాసు, తదితరలు పాల్గొన్నారు

## నేడు దయానంద్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం..

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి..**

**తల్లాడ, జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరం ద్వారా యువకుల నుంచి రక్తాన్ని సేకరించి తల సేమియా బాధితులకు అందజేయనున్నట్లు తెలిపారు. డా. మట్టా దయానంద్ జన్మదిన సందర్భంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. తల్లాడ మండలముతో పాటు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు హాజరై శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కృష్ణకుమారికి నివాళులర్పించిన బాధావత్ సైదులు నాయక్



**తల్లాడ, జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్):**

ఖమ్మం పట్టణానికి చెందిన రిటైర్డ్ పంచాయతీ రాజ్ డిఈఈ తల్లపురెడ్డి కృష్ణారెడ్డి సతీమణి తల్లపురెడ్డి కృష్ణకుమారి ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె దశదినకర్మ ఖమ్మంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఉప్పల్ చెలక మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## కోయిల రాములు కుటుంబానికి మోకు దెబ్బ ఆర్థికసాయం.

**కారేపల్లి,జనవరి 02(ప్రజా జ్యోతి:**



సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన కోయిల రాములు కుటుంబాన్ని గురువారం జిల్లా మోకు దెబ్బ కమిటీ పరామర్శించి, ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందజేసింది. మోకు దెబ్బ మండల ఉపాధ్యక్షులు కోయిల శ్రీనుగౌడ్ అధ్యక్షతన సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావుగౌడ్,మండల అధ్యక్షుల పోలగాని శ్రీనివాస్ లు మాట్లాడుతూ మోకు దెబ్బ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని ఈ మండలంలో పేదలుగా ఉన్న గౌడ జాతికి నిరంతరం అన్ని రంగాల్లో సహాయాన్ని అందించే దిశగా మోకుదెబ్బ పనిచేస్తుందని చెప్పారు.కాగా బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్ల శ్రీను గౌడ్,మోకు దెబ్బ కారేపల్లి కార్యదర్శి రమేష్ గౌడ్,గౌడ జాతి కుల పెద్ద చంద్రయ్య,స్థానిక నాయకులు తమ్మెబోయిన రామమూర్తి,మోకు దెబ్బ మాదారం నాయకులు గడ్డం వెంకన్న గౌడ్,పబ్బుల రాములు గౌడ్,కోయిల శ్రీను గౌడ్,తదిరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది కిరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్., డిజైన్, గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత, రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బఫర్ జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎంత భూ సేకరణ చేయాలి, వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా, రాబోయే వరదల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అత్యధికంగా వరద ప్రవాహం ఉన్న సమయంలో మున్నేరు నది వద్ద 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా బఫర్ జోన్ నిర్దేశిస్తూ రిటైనింగ్ వాల్ డిజైన్ చేయడం జరిగిందని, రికార్డుల ప్రకారం మున్నేరు నది 36 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించిందని, దానిని పరిగణలోకి తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు చేసినట్లు కలెక్టర్ కు సంబంధిత అధికారులు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆమోదం పొందిన డిజైన్ ప్రకారం అవసరమైన భూసేకరణ జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్ లు రవికుమార్, రాంప్రసాద్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కు ఏ సిడిపిఓ మహబూబాబ్ అలీ సేవలు గుర్తుండిపోతాయి.

**- ఐసిడిఎస్ కు డిడబ్ల్యూఓ రామ్ గోపాల్ రెడ్డి.**

**కల్లూరు జనవరి.02(ప్రజా జ్యోతి):**



ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ కు ఏ సిడిపిఓ ఎస్.కె.మహబూబ్ అలీ అందించిన సేవలు గుర్తిండి పోతాయని డిడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి అన్నారు. కల్లూరు ప్రాజెక్టు సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో ప్రాజెక్టు కార్యాలయంలో నిర్వహించిన మహబూబ్ అలీ ఉద్యోగ విరమణ సమావేశంలో రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఐసిడిఎస్ లో వివిధ స్థాయిలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి అందరి మన్ననలు పొంది ఏ సిడిపిఓ హోదాలో ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. చేసే వృత్తిలో అందరి మెప్పు పొందిన విధంగా విశ్రాంత జీవితం కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మనల్ని పొందాలని, భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరారు. అనంతరం స్త్రీ శిశు వికలాంగుల సంక్షేమ శాఖ వికలాంగులను ప్రోత్సహించేందుకు నాన్ బ్యాంకింగ్ స్కీం ద్వారా ఎంపీడీవో కార్యాలయం ఎంపిక చేసిన మండల పరిధిలోని రావికంపాడు గ్రామానికి చెందిన వికలాంగ నిరుద్యోగి వల్లబోయిన నాగరాజుకు స్వతంత్రంగా వ్యాపారం నిర్వహించుకునేందుకు 50 వేల రూపాయల చెక్కును రాంగోపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రాజెక్టు సిడిపిఓ కనకదుర్గ, ఏ సిడిపిఓలు రత్నమ్మ, మెహ్రూ నిస్సా బేగం, కృష్ణ శ్రీ, సూపర్వైజర్లు, ఆఫీస్ మినిస్టీరియల్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాంబయ్యకు నివాళులర్పించారు సీపీఎం నాయకులు..

**తల్లాడ, జనవరి 2 ( ప్రజా జ్యోతి న్యూస్ ):**




తల్లాడ మండల కేంద్రంలో సిపిఎం సానుభూతిపరుడు కొండా సాంబయ్య మరణించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు సాంబయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. సాంబయ్య తన చిన్ననాటి నుండి సిపిఎం పార్టీ సభ్యుడిగా అన్నారుగూడెం గ్రామంలో పనిచేశారు. పార్టీకి విశేష సేవలు అందించారని అలాంటి వ్యక్తిని కోల్పోవడం పార్టీకి నష్టమని ఆయన ఆశయాలను కోసం పనిచేయటమే మనమందరం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సాంబయ్య మృతదేహం పై పార్టీ సీనియర్ నాయకులు పులి వెంకట నరసయ్య జండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్ రావు, ముచ్చింతల చెన్నయ్య, ముచ్చింతల కోటమ్మ, తాళ్లూరి రాములు, తిరువూరు పార్టీ సభ్యులు షేక్ జానిమియా ఉన్నారు.

## ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని కళాకారులకు, గాయనీ గాయకుల ఎంపిక

**- మీ.. వరంగల్ శ్రీనివాస్.**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రముఖ సినీగేయ రచయిత, వాగ్గేయకారుడు, ప్రజా కవి వరంగల్ శ్రీనివాస్ రచించిన "నూరేళ్ల నా ఊరు"గేయ కావ్యం 243 చరణాలతో 243 మంది గాయని-గాయకుల చేత పాడించాలనే సంకల్పంతో ఎంపిక కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం పెద్ద ఎత్తున ఆవిష్కరణ కార్యక్రమం, పాట ప్రదర్శన ఉంటుంది. ఇందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మట్టి గొంతులను వెలికి తీసి ఈ పాటలో భాగస్వామ్యం చేయాలనే ఆలోచనతో అనేక జిల్లాలు తిరుగుతూ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గేయ రచయిత ప్రజా కవి వరంగల్ శ్రీనివాస్ తో పాటు రచయిత గాయకులు స్థానిక కళాకారులు రేలారే రేలా జాన్, పరకాల అజయ్, మిమిక్రీ సుధాకర్, చాపల మడుగు కోటేశ్వరరావు తదితరులు పత్రికా ప్రకటనను విడుదల చేయడం జరిగింది. నూరేండ్ల ఊరు ఎట్లుండెను, ఆనాటి ప్రజల జీవన స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో, సమాజం ప్రస్తుతం ఎంత మార్పు జరిగిందో, మనుషుల్లో వచ్చినటువంటి మార్పుని మానసిక పరిస్థితులను గురించి విపులంగా విశదీకరించి కవితాత్మకంగా రాసిన సుదీర్ఘ గేయ కావ్యం పాడడం కోసం కళాకారులను ఎంపిక చేయడం నిజంగా సంతోషించదగి నటు వంటి అంశం. ఇంతటి చారిత్రాత్మక గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వడం అనేది మనకు దక్కిన వరంగా భావిస్తూ మన ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని కళాకారులు ఎవరైనా సరే తమకు నచ్చిన పాటను పాడి వరంగల్ శ్రీనన్నను మెప్పించి ఈ 243 చరణాల పాటలో భాగస్వామ్యం అవ్వడానికి అవకాశం ఉందనే విషయాన్ని తెలియజేస్తూ మనం పాడే పాటలకు న్యాయ నిర్ణేత గా స్వయానా వరంగల్ శ్రీనన్నే ఉంటాడు. కాబట్టి అందరూ వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. ఇది ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని కళాకారులకు గొప్ప సదావకాశంగా భావించి పెద్ద ఎత్తున ఈ గాయని గాయకుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొని మీ మీ ప్రతిభను వెలికి తీసే విధంగా పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమం ఖమ్మం పట్టణ కేంద్రంగా 04-01-2025 శనివారం రోజున ఖమ్మం పట్టణంలోని జడ్పీ సెంటర్ దగ్గరలో గల అంబేద్కర్ భవన్ లో ఉదయం 9:00 నుండి గాయనీ గాయకుల ఎంపిక ప్రారంభం అవుతుంది. కళాకారులకు భోజన వసతి కూడా ఏర్పాటు చేయబడింది. కాబట్టి దూరాభారమైనప్పటికీ ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నలుమూలల నుండి పెద్ద ఎత్తున గాయనీ గాయకులు కళాకారులు హాజరు కావలసిందిగా చలో ఖమ్మం అనే విధంగా సభకు తరలిరావాలని విజ్ఞప్తి.

## ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి.

**కారేపల్లి, జనవరి 2, ప్రజా జ్యోతి:**

దేశంలో మహిళల హక్కుల కోసం భర్తతో కలిసి పోరాడిన ధీరశాలి సావిత్రిబాయి పూలే అని కారేపల్లి మండల ఐద్వా కార్యదర్శి కొండబోయిన ఉమావతి అన్నారు. గురువారం మాణిక్యారంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ కులం, లింగ వివక్షత సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతులుగా గుర్తించి వాటికి వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే పోరాడన్నారు. స్త్రీ విద్య ప్రాముఖ్యతను గుర్తించి మదటి మహిళ పాఠశాలను ప్రారంభించి ఆదర్శంగా నిలిచారన్నారు. సావిత్రిబాయి జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆమె స్పూర్తితో మహిళలు హక్కులకోసం పోరాటాలలోకి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో మాణిక్యరం ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు అజ్మీర జ్యోతి, పాతర్ల సునిత,



మేకల స్వరూపరాణి, కరపటి సీతమ్మ, పాయ వరలక్ష్మి, చల్లా మల్లమ్మ, కొండబోయిన రమ్య, పాతర్ల భవాని, అజ్మీర విజయ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లమందల గామయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించిన : మాజీ ఎమ్మెల్యే సండ్ర

**- కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపిన : సండ్ర**

**- గ్రామంలోని పలు సమస్యలను సండ్ర దృష్టికి తీసుకువచ్చిన రైతులు**

**- రైతుల, ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న : సండ్ర**



**కల్లూరు జనవరి 02(ప్రజా జ్యోతి):**

కల్లూరు మండలం చండ్రుపట్ల గ్రామానికి చెందిన గొల్లమందల గామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి నివాస గృహానికి వెళ్లి చిత్ర పటానికి నివాళులు అర్పించారు.మృతుని కుటుంబ సభ్యులైన భార్య లక్ష్మీ, కుమారుడు భాస్కర్ రావు,కోడలు కళ్యాణి,తమ్ముళ్లు ప్రసాద్ , వెంకటేశ్వర్లు లను పరామర్శించి, ఓదార్చి ,సానుభూతి తెలియజేశారు. అలాగే ఇటీవల గ్రామంలో మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన రైతులు , గ్రామస్తులు పలు సమస్యలను సండ్ర దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి సమిష్టిగా కృషి చేద్దాం అని అన్నారు. అక్కడకు వచ్చిన రైతులు,ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.గత ప్రభుత్వంలో రైతుల,ప్రజల సమస్యలపై పార్టీలకు అతీతంగా బి అర్ ఎస్ పని చేసిందని,కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కేసీఅర్,కెటిఆర్ నాయకత్వంలో బి అర్ ఎస్ పార్టీ అన్ని వేళల ప్రజలకు అండగా నిలుస్తుందని అధైర్య పడవద్దని అన్నారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ లు జక్కంపూడి కిషోర్, గొల్లమందల ప్రసాద్, వల్లభనేని రవి, శ్రీనివాసరావు, గోసు రమణయ్య,పైళ్ళ రాధాకృష్ణ,బొక్కా వెంకటేశ్వర్లు, దొడ్డపనేని రవి,పైళ్ల విశ్వనాథం, కొమ్మినేని రాము, పైళ్ళ రామారావు ,పరిగడుపు రామకృష్ణ పలువురు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మారుతి సుజుకి నూతన కారు కొనుగోలు చేసిన దగ్గుల శ్రీనివాసరెడ్డి..



**తల్లాడ, జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ పట్టణానికి చెందిన తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాస రెడ్డి మారుతి సుజుకి నూతన కారును కొనుగోలు చేశారు. గురువారం హైదరాబాదులోని షోరూమ్ లో నూతన కారును ఆయన తీసుకున్నారు. తన కుమారులు నూతన సంవత్సరం సందర్భంగా తండ్రికి గిఫ్ట్ గా కారును బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి కుటుంబ సమేతంగా దంపతులిద్దరూ నూతన కారును కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కట్టా వెంకట నర్సయ్య వర్ధంతి వేడుకలు



**కల్లూరు జనవరి 02(ప్రజా జ్యోతి ):**

కల్లూరు మండలం పోచారం గ్రామం పంచాయితీ లో ఏర్పాటు చేసిన అయన కాంస్య విగ్రహం వద్ద కుటుంబ సభ్యులు అభిమానులు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొని వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించారు.విప్లవ కారులు ఎప్పుడు సాధార్ణంగా నమ్రత గా నిగర్వంగా,నిజాయితీ గా ఉంటారు.సానుకూల పరిస్థితులు విజయాలు వాళ్ళని పలకరించినా,అగ్ని పరీక్షలు ఎదురైనా వారు ఎల్లప్పుడూ ధైర్యంగా ఉంటారుఅనడానికి నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ మధిర మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకట నర్సయ్య.ఈ కార్యక్రమం లో కట్టా అజయ్ బాబు,పారుపల్లి రమేష్ బాబు,బారిష్టర్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు రాక అప్పుల పాలైన కాంట్రాక్టర్ రాంబాబు.

**కారేపల్లి, జనవరి2, ప్రజా జ్యోతి:**



సింగరేణి మండల పరిధిలోని రొట్ట మాకు రేవు గ్రామంలో రెండేళ్ల క్రితం నిర్మాణం చేపట్టిన మన ఊరు మనబడి పాఠశాల భవన నిర్మాణం పునాది దశలోనే నిలిచిపోయింది. 23 లక్షల వ్యయంతో రెండు గదుల నిర్మాణాన్ని అధికారులు ఆమోదించారు. కాంట్రాక్టు పొందిన ఎస్ఎంసి చైర్మన్ వేపే రాంబాబు పనులను ప్రారంభించాడు. ఐదు లక్షల రూపాయల వ్యయంతో పునాది దశ నిర్మించాడు. దానికి సంబంధించిన బిల్లు కోసం అనేకమార్లు అధికారుల చుట్టూ తిరిగాడు అయినా అధికారులు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిపేశాడు. యుపిఎస్ పాఠశాల విద్యార్థుల కోసం చేపట్టిన భవన నిర్మాణం పునాదశలో నిలిచిపోవడంతో ఇది ఎప్పటికీ పూర్తవుతుందోనని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తమకు రావాల్సిన బిల్లులను చెల్లించాలని రాంబాబు కోరుతున్నాడు.

## రేపు ఖమ్మం కు డాక్టర్ కే ఏ పాల్ రాక

**- సర్పంచ్ లు మేధావులతో ఆత్మీయ సదస్సు**

**- మీడియాతో ముఖాముఖి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ రేపు ఖమ్మం రానున్నారు. ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావు లతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సదస్సులను నిర్వహిస్తున్నారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలే లక్ష్యంగా రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్లు చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను పూర్తి చేశారు. ఈనెల 4 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మంలోని బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించనున్నారు. అనంతరం సర్పంచులు, మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ సామాజికవర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## దళిత బంధు పథకం ఇప్పిస్తానని మోసగించిన ముగ్గురిపై కేసు నమోదు.

**కారేపల్లి, జనవరి 2,ప్రజా జ్యోతి:**

గత ప్రభుత్వం ప్రవేశపెట్టినదళిత బంధు పథకంలో లబ్ధిదారునిగా చేర్పుతా అని మోసగించిన ముగ్గురు వ్యక్తులపై బాధితుడు ఎర్రబెల్లి సుమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు అయినట్లు కారేపల్లి ఎస్సై ఎన్. రాజారామ్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం గుంపెళ్లి గూడెం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి సుమన్ అనే వ్యక్తి దగ్గర దళిత బంధు ఇప్పిస్తానని అదే గ్రామానికి చెందిన బానోత్ వీరన్న, అశోక్, బానోతు సీత్యాలు మోసం చేశాడని బాధితుడు తెలిపారు. దీనికి సంబంధించి వారు 2 లక్షల 40 వేల రూపాయలు తీసుకొని మోసం చేసినట్లు బాధితుడు తెలపారు. ఈ విషయమై గుంపల్లిగూడెం కి చెందినటువంటి బానోతు వీరన్న భానుతు అశోక్, బానోతు సీత్య లపై కేసు నమోదు అయినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అదేవిధంగా వీరు ఇతన్నే కాకుండా మరి కొంతమంది దగ్గర కూడా ఇదే విధంగా దళిత బంధు ప్రభుత్వ పథకంతో పలువురిని మోసం చేసినట్టుగా సమాచారం ఉందని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గురువారం రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఖమ్మంలోని మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## పి ఎస్ బి ద్రావణం వాడకం పై రైతులకు అవగాహన నిర్వహించిన

# వ్యవసాయ శాఖ అధికారులు

**-కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. సరిత**







**పాలేరు జనవరి02 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం మరియు భగత్వీడు గ్రామాలలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి కలిసి పంట పొలాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై నారు కట్టలు పి ఎస్ బి ద్రావణంలో ముంచే పద్ధతి ప్రధాన పొలంలో వర్మీ కంపోస్టు తో కలిపి వెదజల్లు విధానం గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పి.ఎస్.బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా నారుకట్టలు ముంచే పద్ధతి ద్వారా ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు అని, తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి, ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువులో ఒక లీటర్ పి ఎస్.బి ద్రావణాన్ని కలిపి చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సౌమ్య రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు-

# బీసీ ల పాత్ర పై అవగాహన సదస్సును విజవంతం చేయండి

**:- వట్టె జానయ్య యాదవ్**





**జనవరి02 ప్రజా జ్యోతి**

ఈ రోజు హైదరాబాద్ మహనగరం సెక్రటేరియట్ మీడియా పాయింట్ ప్రెస్ మీట్ లో పాల్గొని తేది:-05.01.2025 ఉదయం 10.00 గంటల ఘట్ కేసర్ లోని %జీఖ% ఫంక్షన్ హాల్ లో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షులు మాజీ ఐఏఎస్ అధికారి శ్రీ చిరంజీవులు గారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే పంచాయతీ ఎన్నికలు -బీసీల పాత్ర పై అవహగాహన సదస్సులో రాష్ట్ర బీసీ బంధు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చిన ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ D.C.M.S చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ గారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో బీసీల పాత్ర ఎంతో ప్రాధాన్యత సంతరించుకొని ఉన్నదని దాని గురించి అవగాహన కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తమైన అన్ని బీసీ సంఘాల నాయకులు అందరూ బీసీలు 5వ తారీఖు నాడు అవగాహన సదస్సులో పాల్గొని అవగాహన సదస్సును విజయవంతం చేయాలని బీసీల పాత్ర గురించి అందరం తెలుసుకుని బీసీల ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని తెలంగాణ



బీసీ లందరికీ పిలుపునిచ్చారు.కార్యక్రమం లో బీసీ సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యా రావు గారు,తమ్మెడ బోయిన అర్జున్,శ్రీధర్ రావు,శ్రీశైలం యాదవ్,కోల జనార్ధన్,సిద్దేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.